మారుతుంది. (చూ.4.2.4.3)

సంశ్లిష్ట ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

ప్రార్థించు-ఇనన్=ప్రార్థించ్*-ఇనన్=ప్రార్థించినన్ (6:954)

సంయుక్త ధాతువుల నుంచి ఏర్పడ్డ రూపాలు:

వేసికొను-ఇనఁ=వేసికొన్-ఇనఁ=వేసికొనినఁ (2:135)

### 4.3.1.2.2 విశేషణాలుగా పనిచేసేవి

సాధారణంగా వీటిని ధాతుజ విశేషణాలు (క్రియాజన్య విశేషణాలు) అంటారు.

1) భూతార్థక ధాతుజవిశేషణం (past adjective)

ధాతువుకు భూతార్థక ధాతుజ విశేషణ ప్రత్యయం చేరటంవల్ల భూతార్థక ధాతుజ విశేషణ రూపాలు ఏర్పడతాయి.

భూతార్థక ధాతుజ విశేషణ రూపం=ధాతువు+భూతార్థక ధాతుజ విశేషణ ప్రత్యయం.

భూతార్థక ధాతుజ విశేషణ ప్రత్యయం=/-అ, -ఇన/

-అ: నాల్గవ వర్గంలోని ధాతువుల మీద (చూ.4.2.4.4), ఐదవ వర్గంలోని 'ఉండు-' ధాతువు మీద (4.2.4.5.3) వికల్పంగా చేరుతుంది. (వికల్పం కనుక '-అ' చేరనపుడు '-ఇన' చేరుతుంది.)

ఉదా.

-అ: ఉండు-అ=ఉన్న్*-అ=ఉన్న (3:5101)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి అచ్చు లోపిస్తుంది. (చూ. 4.2.2.1)

-ఇన:

సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

పూను-ఇన=పూన్*-ఇన=పూనిన (4:1461)

తాల్చు-ఇన=తాల్చ్*-ఇన=తాల్చిన (6:2737)

సంశ్లిష్ట ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

తీర్చు-ఇన=తీర్చ్*-ఇన=తీర్చిన (3:2744)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి అచ్చు లోపిస్తుంది. (చూ. 4.2.2.1)

2) తద్ధర్మార్థక ధాతుజ విశేషణం (habitual adjective)

ధాతువుకు -ఎడు/-ఎడి అనే ప్రత్యయం చేరడంవల్ల తద్ధర్మార్థక ధాతుజ విశేషణ రూపాలు ఏర్పడతాయి.

తద్ధర్మార్థక ధాతుజ విశేషణరూపం=ధాతువు+-ఎడు/-ఎడి

ఉదా.

-ఎడు:

సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

పూను-ఎడు-పూన్*-ఎడు=పూనెడు (5:556)

ఉండు-ఎడు=ఉండ్*-ఎడు=ఉండెడు (1:4248)

సంశ్లిష్ట ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

పొరలు-ఎడు=పొరల్*-ఎడు=పొరలెడు (5:1726)

-ఎడి:

సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

చేయు-ఎడి=చేయ్*-ఎడి=చేస్#-ఎడి=చేసెడి (4:3514)

సంశ్లిష్ట ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

చరించు-ఎడి=చరించ్*-ఎడి=చరించెడి (6:342)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి అచ్చు లోపిస్తుంది. (చూ. 4.2.2.1)

# అగ్రాచ్చులు ఆదిగా గల (-ఇ/-ఎ) పరమైనపుడు ధాతువు చివరి యకారం సకారంగా మారుతుంది. (చూ.4.2.2.3)

3) వ్యతిరేకార్థక విశేషణం (negative adjective)

ధాతువుకు '-అని' అనే ప్రత్యయం చేరి వ్యతిరేకార్థక విశేషణ రూపాలు ఏర్పడతాయి.

వ్యతిరేకార్థక విశేషణ రూపం=ధాతువు+అని

ఉదా.

సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

మెచ్చు-అని-మెచ్చ్*-అని=మెచ్చని (4:1959)

తలంచు-అని=తలంచ్-అని=తలంప్#-అని=తలంపని (6:10894)

వలచు-అని=వలచ్*-అని=వలవ్@-అని=వలవని (5:4067)

సంశ్లిష్ట దాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

సమ్మతించు-అని=సమ్మతించ్*-అని=సమ్మతింప్-అని=సమ్మతింపని (2:3139)

* అజాది ప్రత్యయం పరమైనపుడు ధాతువు చివరి అచ్చు లోపిస్తుంది. (చూ. 4.2.2.1)

# అకారాద్య ప్రత్యయం ముందు ధాత్వం చకారం పకారం అవుతుంది. (చూ.4.2.4.2)

@ అకారాద్య ప్రత్యయం ముందు ధాత్వంత చకారం వకారం అవుతుంది

(చూ. 4.2.4.2)

### 4.3.1.3 భావార్థకం

తెలుగులో ధాతువుకు '-ట' అనే ప్రత్యయం చేరి భావార్థక రూపాలు ఏర్పడతాయి. ఇవి నామాలుగా ప్రవర్తిల్లుతాయి. వీటిపై బహువచన, విభక్తి ప్రత్యయాలు చేరే అవకాశం ఉన్నది కనుక, వీటిని ధాతుజ విశేష్యాలుగా గుర్తించాలి.

ఉదా.
సామాన్య ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

వేఁడు-ట-కు=వేఁడుటకు(2:4078 తర్వాతి వచనంలో)

ఉండు-ట=ఉం*-ట=ఉంట (4:1233)

ఉండుట (2:322)

* తి,దు,ట ప్రత్యయాలముందు ఉండులోని 'డు' వికల్పంగా లోపిస్తుంది. (చూ.4.2.4.5.3)

సంశ్లిష్ట ధాతువులనుంచి ఏర్పడ్డ రూపాలు:

చూపు-ట=చూపుట (6:7898)

కూర్చు-ట-కు=కూర్చుట-కు=కూర్చుటకు (6:4769)

## 4.3.2 బహిర్నిర్మాణాలు (periphrastic forms/constructions)

అంతర్నిర్మాణాలమీద ప్రత్యయంగానీ, మరొక అంతర్నిర్మాణంగానీ చేరితే ఏర్పడే రూపాలను బహిర్నిర్మాణాలు అంటారు. బహిర్నిర్మాణాలలో సమాపక, అసమాపక క్రియా భేదాలను నిరూపించవచ్చు.

### 4.3.2.1 సమాపక క్రియలు (finite verbs)

#### 4.3.2.1.1 వర్తమాన కాలం (present continuous)

శత్రర్థక రూపంమీద ఉండు ధాతువుయొక్క వర్తమాన కాలరూపం చేరి దీనిలో వర్తమానకాల

రూపాలు ఏర్పడతాయి.

ఉదా.

పోవుచు(న్)-ఉన్నాఁడు=పోవుచున్నాఁడు (2:4274)

#### 4.3.2.1.2 భూతకాలం (past continuous)

శత్రర్థకానికి ఉండు ధాతువుయొక్క భూతకాలరూపంచేరి భూతకాలరూపాలు ఏర్పడతాయి.

భూతకాల రూపం=శత్రర్థకం+ఉండు ధాతు భూతకాలరూపం

ఉదా.

చరించుచు(న్)-ఉండెను=చరింపుచునుండెను (2:4748)

#### 4.3.2.1.3 తద్ధర్మార్థకం/భవిష్యదర్థకం (future continuous)

శత్రర్థక రూపానికి ఉండు ధాతువు యొక్క తద్ధర్మార్థక/భవిష్యత్కాల రూపాలు చేరటంవల్ల ఈ రూపాలు ఏర్పడతాయి.

ఉదా.

తిరుగుచు(న్)-ఉండుదురు=తిరుగుచునుందురు (4:5658)

#### 4.3.2.1.4 భవిష్యత్కాలం/శక్యార్థకం (future tense and abilitative aspect)

అన్నంత రూపానికి కల ధాతురూపం (చూ.4.2.4.5.12) చేరి ఈ రూపాలు ఏర్పడతాయి.

భవిష్యత్కాల/శక్యార్థక రూపం=అన్నంతం+`కల' ధాతురూపం

ఉదా.

సేయఁ-కలఁడు=సేయఁగలడు (2:6010)

ఏరఁ-కలరు=ఏరఁగలరు (2:5356)

### 4.3.2.2 అసమాపక క్రియలు (participles)

#### 4.3.2.2.1 వర్తమానార్థక ధాతుజ విశేషణం

వర్తమానార్థక ధాతుజ విశేషణ రూపాలు ధాతువుపై 'ఉండు' ధాతువుయొక్క వర్తమాన కాలరూపం చేరి ఏర్పడతాయి.

వర్తమానార్థక ధాతుజ విశేషణ రూపం=శత్రర్థకం+ఉండు ధాతువుయొక్క వర్తమాన కాల రూపం

ఏఁగుచు(న్)-ఉన్న=ఏఁగుచున్న (3:3776)
చేయుచున్-ఉన్న=చేయుచున్న (1:4607)

#### 4.3.2.2.2 భవిష్యదర్థక/శక్యార్థక ధాతుజ విశేషణం

(future and abilitative adjectival/participle)

అన్నంతానికి 'కల' చేరి ఈ రూపాలు ఏర్పడతాయి.

భవిష్యదర్థక/శక్యార్థక ధాతుజ విశేషణ రూపం=అన్నంతం+`కల'

ఉదా.

రాఁ-కల=రాఁగల (2:4620)

#### 4.3.2.2.3 శక్యార్థక వ్యతిరేక ధాతుజ విశేషణం

(negative abilitative adjectival participle)

శక్యార్థక వ్యతిరేక ధాతుజ విశేషణ రూపం=అన్నంతం+`లే' ధాతువుయొక్క వ్యతిరేకార్థక విశేషణ రూపం.

ఉదా.

కన(న్)-లేని =కనలేని (2:5346) (ఏకైకప్ర.)

# 4.4 క్రియా విశేషణాలు (adverbs)

ద్రావిడ భాషలలో క్రియా విశేషణాలు అనే ప్రత్యేక పదవర్గం లేదు. ద్రావిడభాషలలోని విశేషణాలుగా ప్రవర్తిల్లే రూపాలు సాధారణంగా నామవాచకాలుగానీ, అవ్యయాలుగానీ, క్రియారూపాలుగానీ అయి ఉంటాయి. Caldwell దీనిని గుర్తించి వివరించారు.

"... the Dravidian Languages have no adverbs at all. Every word that is used as an adverb in the Dravidian Languages is either a noun, declinable or indeclinable or a verbal theme, or the infinitive or gerund of a verb..."

(Caldwell, Robert. 1974:553, 554).

క్రియారూపాలకు ముందు ఉండి క్రియార్థలను విశేషించి చెప్పే రూపాలను క్రియా విశేషణాలు అనవచ్చు.

## 4.4.1 క్రియా విశేషణాలుగా ప్రవర్తించే సర్వనామాలు

### 4.4.1.1 కాలవాచకాలు

ఉదా.

దూరవర్తి:

అపుడు (3:2672)

"అపుడు శూర్పణఖ మహారోదనంబు..."

అప్పుడు (3:3333, 34)

"...సీత నప్పుడు జేరి-చెఱువట్టి మఱల/నేతెంతు..."

సమీపవర్తి:

ఇపుడు (3:2677, 78)

"...ఇపుడు/నిది తమ యన్నతో-నెఱిఁగింతు ననుచు..."

ఇప్పుడు (3:6039)

"... మీకు నిప్పుడు సేమ-మే? యన్నలార!"

'ఎపుడు' కి నిత్యత్వార్థంలోనే ప్రయోగాలు కనబడుతున్నాయి.

ఉదా. ఎపుడు (4:2749)

"ఎపుడు శరత్కాల-మేతెంచె నపుడె"

ఎప్పుడు (5:378, 79)

"... అన్యుల చేత/నెప్పుడు గ్రుంకునో-యనుఁడంచు నెంచ..."

## 4.4.1.2 స్థల వాచకాలు

దూరవర్తి:

అచట (5:4801)

"...జలద మాలికెలనఁ-జనువేళ నచటఁ..."

అచ్చట (6:8333)

"...అచ్చటచ్చట నుంచి-యచటికిఁజేర..."

అట (6:11741)

"యవకాశమునికి ని-న్నటకుఁ బొమ్మంటి"

సమీపవర్తి:

ఇచట (2:1763)

"... యెఱుఁగుము రాముని-నిచటికిఁబిల్వ"

ఇట (1:4702)

"... నీ యీడు నీవె యె-న్నిటఁ దలంచినను..."

ఇందు (4:771)

"... తానిందు రారాక-తక్కిన వారి..."

ప్రశ్నార్థకం:

ఎక్కడ (3:641, 42)

"ఎక్కడ మనము వీ-రెక్కడ దనుజు/లెక్కడ జగడంబు-లెక్కడఁగలిగె?"

ఎందు (3:1323, 24)

"యీ చమత్కారమీ-విన్నాళ్ళు నెందు/డాఁచితి?"

ఎట (1:1223)

"... ఎటకేఁగె? దేమి పని?..."

ఏడ (2:5094)

"చింత యేడ రఘు-శ్రేష్ఠుఁ గాచుటకు"

## 4.4.1.3 ప్రకారార్థకాలు

దూరవర్తి:

అటులు (3:1083)

"అటులయ్యు మీ హృద-యముల వర్తనము"

అట్లు (2:6236)

"యతివ! యేమనువాఁడ-నట్లు శోకించి"

సమీపవర్తి:

ఇటులు (6:13)

"నేలపై నిటులుండ-నినుఁ జూడఁగలనె"

ఇట్లు (3:1405, 06)

"... కైకకు నిట్లు/కులమెల్లఁ జెఱచు దుర్గుణము వాటిల్లె"

ప్రశ్నార్థకం:

ఎటులు (1:3501)
"నే మేమి వలయుఁ దా-నెటులుండవలయు"

ఎట్లు (5:4301)
"ఎట్లు మున్నుండిరి-ఎట్టట్టు మెదల"

ఎట్టులు (2:9484)
"నెట్టులుండునొ చంద-మెల్లరుననుచు"

## 4.4.1.4 పరిమాణార్థకాలు

1) గణ్య పరిమాణార్థకాలు

మనుష్య వాచకాలు:

దూరవర్తి:

అందఱు (1:1002)
"అందరు నందు ప్ర-యత్నముల్ గలిగి"

సమీపవర్తి:

ఇందఱు (1:1965)
"యితనితో ముని మించ-నిందరు వినఁగ"

ప్రశ్నార్థకం:

ఎందఱు (2:9055)
"ఎందఱు గలిగిన-యేమిఁటివార"

2) అమనుష్య వాచకాలు

దూరవర్తి:

అన్ని (2:9643)
"అన్నియు నన్ని యై-యావలఁబోవు"

సమీపవర్తి:

ఇన్ని (6:813)
"ఇన్ని యుత్పాతంబు-లీ లంకలోన"

ప్రశ్నార్థకం:

ఎన్ని (4:5093)
"ఎన్ని నాళ్ళాయె మే-మిచటికి వచ్చి?"

అనిర్దిష్టార్థకం:

కొన్ని (5:4489, 90)
"కొన్ని వార్తలఁ బూస/గ్రుచ్చిన గతిఁ దెల్పఁ..."

3) అగణ్య (mass) పరిమాణ వాచకాలు:

దూరవర్తి:

అంత (5:4615)
"...నంతయు-విని యంగదుండు"

సమీపవర్తి:

ఇంత (6:227)
"ఇంత మాత్రమునకై..."

ప్రశ్నార్థకం:

ఎంత (1:1799)

"ఎంత కల్యాణమ-య్యెను నేటి దివస..."

## 4.4.2 క్రియా విశేషణాలుగా ప్రవర్తించే నామవాచకాలు

### 4.4.2.1 కాలవాచకాలు

మును (1:3203)

"ముప్పది వేలేండ్లు-మును ముట్ట బ్రదికి"

నేఁడు (6:4498)

"... నేఁడు-నీరాక చూప"

రేపు(1:2362)

"రేపు పోవుదము చే-రిక మదాశ్రమము"

### 4.4.2.2 స్థల వాచకాలు

ముందు (3:2919, 20)

"... కుడికాలు/ముందుగా నడపుము"

ముందర (1:3699)

"... ముందర మౌని-యరుగ వెంబడిన"

వెంబడి (2:9280)

"... మీరు నా-వెంబడి వచ్చి..."

వెనుక (3:3213, 14)

"వనవాస మీడేర్చ-వచ్చిన వెనుక/దానవుల్..."

లోపల (1:3777)

"నీ వీటి లోపల-నీల కంథరుని"

ఎదుట (2:8628)
"నల్లని పొగలుగా-నఁగ వచ్చెనెదుట"

## 4.4.2.3 పరిమాణ వాచకాలు

కొలఁది (4:5812)
"తా మొక్క రొకరె స-త్త్వంబుల కొలఁది"

కొంచెము (6:558)
"ఎంత కొంచెము గాఁగ-నెంచితి మమ్మ!"

ఇంచుక (6:779, 80)
"ఎమ్ములు గనుపింప-నించుక యైన/సొమ్మసిల్లక"

కడు (6:3579, 80)
"ఇంద్ర జిత్తునిఁ జూచి/ కడు నాగ్రహించి..."

పెక్కు (6:2379, 80)
"కపిసేన కోటల-గ్గల కెక్కి పెక్కు/విపరీతములు సేయు"

దొడ్డ (2:2779)
"కాలంబు దొడ్డది-గావున..."

## 4.4.3 ఔపమ్యాన్ని బోధించే రూపాలు

పోలిక(ఉపమానం) చెప్పే సందర్భాలలో వాడే పోలిక, విధము, లీల, మాడ్కి... వంటి రూపాలు క్రియా విశేషణాలుగా శ్రీ రామాయణంలో ప్రయుక్తమయ్యాయి.

పోలిక (3:6435)
"పుష్పాడుల్ ముగ్గులు-పోలిరాలి"